teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 101 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 5 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## 800 కి.ల గంజాయి స్వాధీనం చేసుకున్న హైదరాబాద్ పోలీసులు

రూ.3 కోట్ల రూ. విలువ ఉంటుందని అంచనా

హైదరాబాద్, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ శివారులో ఎస్ఓటి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 800 కిలోల గంజాయి స్వాధీనం

మిగతా 2 లో



## గవర్నర్లు చేయకూడని పనులు చేస్తున్నారు..?

గవర్నర్ వ్యవస్థపై జస్టిస్ నాగరత్న కీలక వ్యాఖ్యలు

క్రియాశీల పాత్ర పోషించాల్సినప్పుడు నిష్క్రియం

రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా ఉంచడమే పాలకవర్గం బాధ్యత

భారతదేశంలో గవర్నర్ల వ్యవస్థపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్లు చేయాల్సిన పనులు కాకుండా చేయకూడని పనులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. క్రియాశీల పాత్ర పోషించాల్సి వచ్చినప్పుడు నిష్క్రియంగా ఉంటారని అన్నారు. సుప్రీంకోర్టులో గవర్నర్ల అంశంపై ప్రస్తుతం నడుస్తున్న కేసులు విచారకరం అని పేర్కొన్నారామె.





న్యూ ఢిల్లీ, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): తాజాగా బెంగళూరులో జరిగిన NLSIU-PACT సదస్సులో పాల్గొన్న జస్టిస్ నాగరత్న కీలక అంశాలపై ప్రసంగించారు. గవర్నర్ల తటస్థత గురించి రాజ్యాంగ సభ చర్చలలో జి దుర్గాబాయి చేసిన వ్యాఖ్యలను ఉటంకించిన జస్టిస్ నాగరత్న గవర్నర్‌ను పార్టీ రాజకీయాలకు అతీతంగా, వర్గాలకు అతీతంగా ఉంచడమే పాలకవర్గం బాధ్యత. పార్టీ వ్యవహారాలకు లోబడి గవర్నర్ వ్యవస్థ ఉండకూడదు' అని అన్నారు. గవర్నర్ల తీరుపై జస్టిస్ నాగరత్న ఆందోళన వ్యక్తం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది మార్చిలో నల్సార్

మిగతా 2 లో

గత 17 నెలలుగా తెలంగాణ సమాచార కమిషన్‌లో ఒక్క కమిషనర్ కూడా లేకుండా పోయింది. ఈ సుదీర్ఘ ఖాళీ స్థలం సమాచార హక్కు (ఆర్‌టిఐ) చట్టం పట్ల ప్రభుత్వ నిబద్ధతపై తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతున్నది. కమీషనర్లు లేకపోవడంతో విజ్ఞప్తులు, ఫిర్యాదులు నిలిచిపోవడంతో కమిషన్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ఫలితంగా చట్టం తన చట్టబద్ధతను కోల్పోతోంది, ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. పౌరులకు ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్న సమాచారాన్ని యాక్సెస్ చేసే హక్కును అందించడం ద్వారా వారికి అధికారం కల్పించడానికి RTI చట్టం రూపొందించబడింది. అయితే తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులు ఈ హక్కును నిర్వీర్యం చేస్తున్నాయి. సమాచార హక్కు చట్టం అమలును పర్యవేక్షించడానికి కమిషనర్లు లేకుండా, ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడానికి కీలకమైన యంత్రాంగం లేకుండా పౌరులకు మిగిలిపోయింది.

## స.హ చట్టంపై ఎందుకింత నిర్లక్ష్యం

కమిషనర్లను నియమిస్తారా.. చట్టాన్ని నీరుగారుస్తారా..?

నియామకలపై ప్రభుత్వం నోరు విప్పాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆర్టిఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్




ములుగు, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సమాచార కమిషన్ లో కమీషనర్లను త్వరలో నియమిస్తారా లేదా ఆర్టీఐ చట్టమే రద్దయ్యే ప్రమాదం ఉందా అనేది అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. అదృష్టవశాత్తూ, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సంకేతాలు ఉన్నాయి. ఇటీవల, తెలంగాణ ప్రభుత్వం ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్ల పోస్టుల

మిగతా 2 లో




## రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రానుండటం సంతోషకరం

సీఎం రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటనపై కేటీర్ ట్వీట్

హైదరాబాద్, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి బృందం అమెరికా, దక్షిణ కోరియా పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలోనే ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర

మిగతా 2 లో



## ఎడతెరిపి లేని వర్షాల కారణంగా శ్రీశైలానికి భారీగా వరద

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కృష్ణానదికి గంట గంటకూ వరద ఉధృతి పెరుగుతోంది. ఇప్పటికే ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల రిజర్వాయర్లు పూర్తిగా నిండాయి. దీంతో

మిగతా 2 లో

## జీవో 317 పై కేబినెట్ సబ్ కమిటీ మరోసారి భేటీ

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి అధ్యక్షతన సమావేశం

తుది నివేదిక సమర్పించాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): జీవో 317 పై కేబినెట్ సబ్ కమిటీ మరోసారి సమావేశమైంది. రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సబ్ కమిటీ సభ్యులు, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 317 జీవోపై చర్చించారు. ఈ సమావేశంలో సాధారణ పరిపాలన శాఖ జీవో 317 పై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను కేబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది. ఈ అంశాలను సాధారణ పరిపాలన ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి తుది నివేదికను తమ ముందు సమర్పించాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. ఇక జీవో 46కు సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతో

మిగతా 2 లో



## పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాలో పర్యటన

న్యూయార్క్ చేరుకున్న రేవంత్ బృందం..ఎన్ఆర్ఐల ఘనస్వాగతం

తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాలో పర్యటిస్తున్నారు. న్యూయార్క్ చేరుకున్న రేవంత్ బృందానికి ఎన్ఆర్ఐలు ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటనలో అమెరికాలోని పలు నగరాలు సహా దక్షిణ కొరియాలోని సియోల్‌ను సందర్శించనున్నారు. ఎనిమిది రోజుల అమెరికాలో, రెండు రోజులు దక్షిణ కొరియాలో సీఎం బృందం పర్యటిస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించనున్నారు. ఈ నెల తొమ్మిదో తేదీ వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అవుతారు.

న్యూ ఢిల్లీ, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): ఆదివారం ప్రవాస భారతీయులతో సీఎం రేవంత్ సమావేశమైనారు. నేడు న్యూయార్క్‌లో కాగ్నిజెంట్ సీఈవో, సహా ఆర్‌సీఎం, టీబీసీ, కార్నింగ్, జోయిటస్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. అలాగే ఆర్గా సీఈవో రామకృష్ణ, పీ అండ్ వో సంస్థ సీవోవో శైలేష్ జెజురికర్, ర్యాపిడ్ ఏడుగురు ప్రతినిధులతో సమావేశమవుతారు. ఈనెల 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశమైన తరువాత న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకుంటారు.



## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై మంద కృష్ణ మాదిగ సంచలన వాఖ్యలు

రిజర్వేషన్ల వర్గీకరణ అంత ఈజీ కాదు

వర్గీకరించినా పెద్దగా లాభం ఉండకపోవచ్చు

రిజర్వేషన్ల అమలుకు మరో పోరాటం చేస్తామంటూ వాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 30 ఏళ్లుగా మంద కృష్ణమాదిగ చేస్తున్న పోరాటం ఫలించింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మాదిగలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నారు. పాలకులు

మిగతా 2 లో

## ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం

భావిభారత పౌరుల పట్ల బాధ్యతారహిత్యం బాధాకరం

ఎక్స్ వేదికగా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన హరీష్ రావు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): భావి భారత పౌరుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని

మిగతా 2 లో



## నేటితో పూర్తి కానున్న డీఎస్సీ పరీక్షలు

ఈ నేపథ్యంలో ఫలితాలపై విద్యాశాఖ ఫోకస్

త్వరితగతిన ప్రాథమిక కీ విడుదలకు సన్నాహాలు




## జేవల్ పోస్టుల అభ్యర్థులకు ఈనెల 27 నుంచి మెడికల్ పరీక్షలు

ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ప్రకటన విడుదల




.. వివరాలు 2లో

# గవర్నర్లు చేయకూడని పనులు చేస్తున్నారు..?

మొదటి పేజీ తరువాయి

యూనివర్సిటీలో చేసిన ఉపన్యాసంలోనూ ఆమె ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'ఒక రాష్ట్రానికి సంబంధించి బిల్లులను ఆమోదించడంలో లేదా వాటిపై అభిప్రాయాన్ని తెలియజేయడంలో గవర్నర్లు ఆలస్యం వహిస్తున్నారని, నిర్లక్ష్యం వహిస్తున్నారనే వ్యాజ్యాలు కోర్టుల్లో అధికమవుతున్నాయి. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్.. ఆ రాజ్యాంగానికి అనుగుణంగా తమ విధులను నిర్వర్తించాలి. తద్వారా న్యాయస్థానాల్లో ఇలాంటి వ్యాజ్యాలు తగ్గుతాయి. రాజ్యాంగం ప్రకారం వారి విధులను వారు నిర్వర్తించాలని చెప్పే సమయం ఆసన్నమైంది' అని జస్టిస్ నాగరత్న అన్నారు. పలు రాష్ట్రాల శాసన సభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలిపేందుకు నిరాకరించడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో జస్టిస్ నాగరత్న చేసిన వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఇటీవల కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తమ గవర్నర్‌లు చాలా నెలలుగా బిల్లులకు ఆమోదం తెలుపడం లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిని స్వీకరించిన ధర్మాసనం.. నోటీసులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు సంబంధించిన మరో పిటిషన్‌లో.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం గవర్నర్‌కు మినహాయింపు పరిధిని పరిశీలించడానికి కూడా సుప్రీంకోర్టు అంగీకరించింది. తెలంగాణ, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల గవర్నర్లు బిల్లులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని గతంలో సుప్రీంకోర్టు విమర్శించింది. ముఖ్యమంత్రి సిఫార్సు చేసినా మంత్రి పదవి ఇవ్వడానికి నిరాకరించినందుకు తమిళనాడు గవర్నర్‌పై కూడా సుప్రీంకోర్టు ఫైర్ అయింది.



## రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రానుండటం సంతోషకరం

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న తాము ఇతర దేశాల్లో ఉన్న ప్రముఖ కంపెనీ ప్రతినిధులతో పెంచుకున్న సంబంధాలు నేడు రాష్ట్రానికి మేలు చేకూరుస్తున్నాయని తెలిపారు. విరామం లేకుండా పట్టుదలతో రాష్ట్రానికి భారీ ఎత్తున వీదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. వాటిని చూసి ఇవాళ మరిన్ని పెట్టుబడులు రాష్ట్రానికి రానుండటం సంతోషకరమని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించేందుకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. టీఎస్ ఐపాస్ లో ప్రభుత్వ వినూత్నమైన విధానాలకు ఆకర్షితులై చాలా సంస్థలు రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడి పెట్టాయని తెలిపారు. గత దశాబ్ధ కాలంలో రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు వివిధ రంగాల్లో 24 లక్షలకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సృష్టించామని అన్నారు. రాజకీయాలు పక్కన పెడితే తనకు, బీఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ తెలంగాణ ఫస్ట్ కామెంట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకురావడంలో విజయం సాధించాలని, తాము స్థాపించిన బలమైన పునాదిపై తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారని హృదయపూర్వకంగా ఆశిస్తున్నా జై తెలంగాణ అంటూ ట్వీట్ చేశారు.

## ఎడతెరిపి లేని వర్షాల కారణంగా శ్రీశైలానికి భారీగా వరద

మొదటి పేజీ తరువాయి

ఆల్మట్టి నుంచి 3 లక్షలకు పైగా క్యూసెక్కుల నీటిని క్రస్ట్ గేట్ల ద్వారా కిందకు వదులుతున్నారు. అలాగే నారాయణ పూర్ నుంచి కూడా అదే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేయడంలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నారాయణ పూర్ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లుగానే అధికారులు దిగువకు వదిలేస్తున్నారు. అలాగే తుంగభద్ర నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఇలా ఆల్మట్టి, తుంగభద్రల నుంచి శ్రీశైలంకు 4,41,222 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉధృతి భారీగా వస్తున్నది. దాంతో శ్రీశైలం క్రస్ట్‌గేట్లలో 10 గేట్లను 20 అడుగల మేర పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

శ్రీశైలం జలాశయానికి భారీగా కొనసాగుతున్న వరద ప్రవాహం.

10 గేట్లు 20 అడుగుల మేర ఎత్తి 4,64,740 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ కు వదులుతున్నారు అధికారులు. ఇన్ ఫ్లో 4,54,710 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 5,26,501 క్యూసెక్కులు, పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం 883.30 అడుగులు, పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు, ప్రస్తుతం 204.7888 టీఎంసీలు, కుడి గట్టు, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాలలో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి 576.40 అడుగులకు చేరిన సాగర్ నీటి మట్టం. సాగర్‌కు డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 576.40 అడుగులకు చేరుకుంది. అలాగే సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 274 టీఎంసీలు దాటింది. ప్రస్తుతం శ్రీశైలం నుంచి 5 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండటంతో రేపు డ్యాం నిండనుంది. దీంతో నేడు సాగర్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే సాగర్ నిండిపోవడంతో ఆయకట్టు రైతులు సంబరాల్లో మునిగితేలుతున్నారు.

## జేఎల్ పోస్టుల అభ్యర్థులకు ఈనెల 27 నుంచి మెడికల్ పరీక్షలు

హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో 1,392 జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు ఎంపికైన వికలాంగ అభ్యర్థులకు ఈనెల 27 నుంచి మెడికల్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ ఇటీవలే ఒక ప్రకటన విడుదల చేశారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడే అభ్యర్థులు 126 మంది జేఎల్ పోస్టులకు దరఖాస్తు చేశారని వివరించారు. వారికి ఈనెల 27 నుంచి 31 వరకు హైదరాబాద్లోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో కంటి పరీక్షలు జరుగుతాయనీ, అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. గైర్హాజరైన వారు వచ్చేనెల రెండో తేదీన రావాలని సూచించారు. వచ్చేనెల ఐదు నుంచి తొమ్మిదో తేదీ వరకు వినికిడి లోపం ఉన్న 74 మంది వికలాంగుల (బధిరుల)కు కోటి ఈఎన్టీ ఆస్పత్రిలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. గైర్హాజరైన వారు వచ్చేనెల పదో తేదీన హాజరు కావాలని సూచించారు. 79 మంది ఆర్థోపెడిక్ వికలాంగులకు ఈనెల ఐదు నుంచి ఏడో తేదీ వరకు ఉస్మానియా ఆస్పత్రిలో మెడికల్ పరీక్షలు జరుగుతాయని వివరించారు. గైర్హాజరైన వారు ఈనెల ఎనిమిదో తేదీన హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాల %షఫ్.ంజూంఎ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు. 1,392 జేఎల్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ తొమ్మిదిన టీజీపీఎస్సీ నోటిఫికేషన్ను జారీ చేసిన విషయం తెలిసిందే.

## నేటితో పూర్తి కానున్న డీఎస్సీ పరీక్షలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డీఎస్సీ పరీక్షలు సోమవారం పూర్తి కానున్నాయి. జులై 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు నేటితో (సోమవారం ఆగస్టు 5) అన్ని సబ్జెక్టుల పరీక్షలు ముగుస్తాయి. ఈ నేపథ్యంలో ఫలితాలపై విద్యాశాఖ ఫోకస్ పెట్టింది. సాధ్యమైనంత త్వరగా కొత్త టీచర్ల సేవలను వాడుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలోనే డీఎస్సీ పరీక్షల ప్రాథమిక కీ లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ చూస్తోంది. అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించి.. ఆ తర్వాత తుది కీని ప్రకటించనుంది. అనంతరం జనరల్ ర్యాంకింగ్ లిస్టును ప్రకటించనుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత%ొ% నియామక పత్రాలను అందజేయనుంది. ఈ ప్రక్రియ అంతా కూడా ఆగస్టు చివరి వారంలోపే పూర్తి చేయాలని భావిస్తోంది.

డీఎస్సీ పరీక్షల ఫలితాలను త్వరగా విడుదల చేయాలనే యోచనలో విద్యాశాఖ ఉంది. సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం ఉంది. ఈ సందర్భంగానే ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు కొత్త టీచర్ల నియామకాలపై కూడా చర్చ జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవంలోపు రిక్రూట్ మెంట్ పూర్తి అవుతుందన్న విషయం చర్చకు వచ్చింది.

## 800 కి.ల గంజాయి స్వాధీనం చేసుకున్న హైదరాబాద్ పోలీసులు

మొదటి పేజీ తరువాయి



చేసుకున్నారు. బాలానగర్ ఎస్ఓటి, శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. పట్టుపడిన డ్రగ్స్ విలువ రూ.2 కోట్ల 94 లక్షల 75 వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఒరిస్సా నుంచి మహారాష్ట్ర హైదరాబాద్ మీదుగా తరలిస్తున్నారని విచారణలో తేలింది. కంటెయినర్ లో ఇంత పెద్ద ఎత్తున గంజాయి తరలిస్తూ పట్టుపడటం ఇదే తొలిసారి. ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.అరకు కు చెందిన మెయిన్ పేడ్లర్ రాము పరారీలో ఉన్నాడు. ఇతను పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తుంటాడని పోలీసులు వెల్లడించారు. కమీషన్ ఏజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశా కి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నాడు. అతను గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ పరారీలో ఉన్నాడు. DCM డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి, హెల్లప్ప, సప్లయర్ సునీల్ ఖోస్లా, జాగ సునా లను అరెస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# స.హ చట్టంపై ఎందుకింత నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి




కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. పరిస్థితి యొక్క ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించి, ఈ క్లిష్టమైన స్థానాలను భర్తీ చేయడానికి కృషి చేస్తోందని ఈ చర్య సూచిస్తుంది.

RTI చట్టాన్ని రద్దు చేసే అవకాశం అసంభవంగా కనిపిస్తున్నప్పటికీ, దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయడం వల్ల దాని ప్రభావంపై ఖచ్చితంగా నీలినీడలు కమ్ముకున్నాయి. సమాచార కమిషన్ యొక్క కార్యాచరణను పునరుద్ధరించడానికి మరియు పారదర్శకతకు ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించడానికి కమిషనర్ల సకాలంలో నియామకం చాలా అవసరం అని సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్ తెలియజేశారు. ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి శేఖర్ ప్రత్యేకించి గళం విప్పారు. నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా సమాచార కమిషన్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రెడ్డి శేఖర్ చర్య కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణలో ప్రస్తుత %=×% చట్టం గురించి పౌరులు మరియు కార్యకర్తలు విస్తృతమైన ఆందోళన చెడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమాచార హక్కును సంరక్షించడంలో బలమైన మరియు ప్రభావవంతమైన సమాచార కమిషన్ యొక్క ప్రాముఖ్యతను అతని న్యాయవాదం నొక్కి చెబుతున్నది.. అంతే కాకుండా తెలంగాణ సమాచార కమిషన్‌లో సుదీర్ఘకాలం ఖాళీగా ఉండటం తీవ్ర హక్కు ఉపయోగించుకోవడంలో దానికి సమాచారం పొందడంలో ఆందోళన కలిగించడమే కాక, ఇది చట్టం యొక్క సారాంశాన్ని మరియు ప్రభుత్వ పారదర్శకతపై ప్రజలకున్న నమ్మకాన్ని దెబ్బతీస్తున్నదని తెలియజేశారు. అయితే, కమీషనర్ల నియామకం వైపు ఇటీవలి ప్రభుత్వం అడుగులు ఆశాజనకంగా ఉన్నా.. పారదర్శకమైన మరియు న్యాయమైన నియామక ప్రక్రియను నిర్ధారించడం ద్వారా, ప్రభుత్వం సమాచార కమిషన్ యొక్క కార్యాచరణను పునరుద్ధరించవచ్చు మరియు RTI చట్టం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించవచ్చన్నారు. రెడ్డి శేఖర్ వంటి ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడంలో వాదించడంలో కీలక పాత్ర పోషిస్తారు.

## మేడారంలో అధికారులతో మంత్రి సీతక్క సమావేశం

### సమ్మక్క-సారలమ్మ జాతరలో పొరపాట్లపై చర్చ

### శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ



ములుగు, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): మేడారంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. గత సమ్మక్క-సారలమ్మ జాతరలో జరిగిన పొరపాట్లపై అధికారులతో చర్చించారు. క్యూలైన్లు, మౌలిక సదుపాయాల విషయంలో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మేడారం వచ్చే భక్తుల కోసం కాటేజ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండోమెంట్ ఇచ్చిన స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఉత్సవంగా నిర్వహించే ఈ జాతరకు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. దీనిని తెలంగాణ కుంభమేళాగా భావిస్తారు. ప్రతిసారి కనీసం సుమారు కోటికిపైగా భక్తులు వచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలే లేవు..?

### ఉద్యోగాల క్యాలెండర్ కాదు, ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా

### జాబ్ క్యాలెండర్ పై బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి విమర్శలు




హైదరాబాద్, ఆగష్టు 04 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు లేవని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో రాకేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాల క్యాలెండర్ కాదు, ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ చూసి స్కూల్ పిల్లలు నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు. ప్రజలను అవసరానికి వాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన పార్టీ లేదని విమర్శించారు. ప్రజలను ముంచడంలోను కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని చెప్పారు. యువతను ఎన్నికల సమయంలో ఊరు, వాడ తిప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. ఇప్పుడు యువతను కేసులు పెట్టి పోలీసు స్టేషన్ల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీవో46 భాదితులు ప్రజా భవన్‌కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని, ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు.

## జీవో 317 పై కేబినెట్ సబ్ కమిటీ మరోసారి భేటీ

మొదటి పేజీ తరువాయి


చర్చ చేసింది. ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ క్కా, శివశంకర్, బూసాని వెంకటేశ్వర రావు కేబినెట్ సబ్ కమిటీ కన్సల్టెంట్, జాయింట్ సెక్రెటరీ సర్వీసెస్, జీ సునీత దేవి, మల్లికార్జున్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలను పునర్వ్యవస్థీకరించింది. పది జిల్లాలను 33 జిల్లాలకు పెంచింది. ఆ తర్వాత వెంటనే ఉద్యోగులను వర్క్ టు ఆర్డర్ పేరిట కేటాయింపులు జరిపింది. శాశ్వత కేటాయింపులు జరపలేదు. జిల్లాలతో పాటు ప్రభుత్వం కొత్త జోన్లు, మల్టీ జోన్లనూ తెచ్చింది. కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలో తమకు నచ్చిన చోటుకు అధికారులు వెళ్లడానికి అవకాశం కల్పిస్తూ 317 జీవోను 2021లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసింది. అందుకు దరఖాస్తులకు అంగీకరించింది. అయితే.. ఇక్కడ సీనియారిటీ, సీరియస్ అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. దీంతో డిమాండ్ ఉన్న చోటుకు ఎక్కువ సీనియారిటీ ఉన్న ఉద్యోగులు ఎంచుకుంటే.. తక్కువ సీనియారిటీ ఉన్న ఉద్యోగులకు ఆప్షన్స్ తక్కువయ్యాయి. ఇది వివాదానికి దారి తీసింది. వీటితోపాటు మరికొన్ని సమస్యలను ఉద్యోగులు, ముఖ్యంగా టీచర్లు ముందుకు తెచ్చారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై మంద కృష్ణ మాదిగ సంచలన వాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

కూడా ఎస్సీ వర్గీకరణను స్వాగతించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయకుడు దీనిపై స్పందించారు. దేశంలో ఎస్సీ వర్గీకరణను తెలంగాణలోనే మొదల అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. ఇక ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తాను ఎస్సీవర్గీకరణ అవసరాన్ని 20 ఏళ్ల క్రితమే గుర్తించానని తెలిపారు. తన ఆలోచన తప్పు కాదని సుప్రీం కోర్టు తీర్పుతో నిజమైందని తెలిపారు. ఇక అన్నీ రాజకీయ పార్టీలు కూడా సుప్రీం తీర్పును స్వాగతించాయి. అయితే దీని అమలు ఎప్పుడు ప్రారంభిస్తారు. ఎలా ప్రారంభిస్తారనేది చూడాలి.. ఇదిలా ఉండగా.. వర్గీకరణ కోసం 30 ఏళ్లు పోరాడిన మంద కృష్ణమాదిగ కూడా దీనిపై స్పందించారు. ప్రభుత్వరంగా ఉద్యోగాలు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో రిజర్వేషన్ల వర్గీకరణ అంత ఈజీ కాదని సంచలన ప్రకటన చేశారు. వర్గీకరించినా పెద్దగా లాభం ఉండకపోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. ప్రైవేటురంగం వేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈమేరకు చట్టం కూడా చేస్తున్నాయి. ఇటీవల హరియాణా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ప్రైవేటులోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టా చేశాయి. దీంతో ఆ రాష్ట్రాలకు పెట్టుబడులు తగ్గిపోయాయి. ప్రైవేటులో రిజర్వేషన్ల అమలును కోర్టులు కూడా తప్పు పట్టాయి. ఇక తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా ఈమేరకు బిల్లు ప్రవేశపెట్టాలని ప్రయత్నించింది. కానీ చివరి నిమిషంలో ఉప సంహరించుకుంది. ఇలాంటి తరుణంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ప్రైవేటులో రిజర్వేషన్ల అమలుకు మరో పోరాటం చేస్తానని తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో రిజర్వేషన్లు అమలయ్యేలా చూస్తానని ప్రకటించారు. అయితే ఇది అందరికీ సమస్యగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

## ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం



మొదటి పేజీ తరువాయి

ఎండగట్టారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో గత శుక్రవారం సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకొన్నారు. ప్రభుత్వం భావిభారత పౌరుల పట్ల ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం అందించే సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించింది" అంటూ ట్వీట్ చేశారు. ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్రంగా విఫలమైంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామాగ్రి బిల్లులు, కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్ ఉండడం వల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంటనే స్పందించి, మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను, కార్మికుల జీతాలను చెల్లించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలని కోరుతున్నాను అని హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు.